క్లుప్తంగా...

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మర్మతుల కారణంగా 33/11 కేవీ ఇందిరానగర్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ఒక ప్రకటనలో వెల్లడించారు. సాయినగర్, ఆర్ఎస్ఎస్ కాలనీ, గ్రీన్ హోమ్స్, బాలచిత్తారినగర్, రాజలింగం కాలనీ, ఫేస్1, 2, మహాలక్ష్మినగర్, అమ్మసాని వెంకట్‌రెడ్డి కాలనీ, అంజయ్య ఎన్‌క్లేవ్, సూరజ్‌నగర్, టెలిఫోన్ కాలనీ, బాలాజీనగర్, లక్ష్మారెడ్డి కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

పలు ఫీడర్లలో..

ఉప్పల్: 11 కేవీ బోడుప్పల్, ఘట్‌కేసర్, ఆదర్శ్‌నగర్, సీడీఎఫ్‌డీ ఫీడర్ల పరిధిలోని పోల్స్ షిఫ్టింగ్, నేషనల్ హైవే విద్యుత్ పనుల కారణంగా సోమవారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఉప్పల్ భరత్‌నగర్, కుమ్మరిబస్తీ, అన్నపూర్ణ కాలనీ, బీరప్పగడ్డ, న్యూభరత్ నగర్, కావేరినగర్, ధర్మపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ, సాయిరాం నగర్, శ్రీనివాస హైట్స్, ఆదర్శ్ నగర్ ఆనంద్‌నగర్, వెంకటేశ్వర కాలనీ, గణేష్ నగర్, ఉప్పల్ రహదారి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ తెలిపారు.

సమస్యలను పరిష్కరిస్తాం


సమస్యలను తెలుసుకుంటున్న వెంకటేశ్‌యాదవ్

బోడుప్పల్: 24వ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రాల వెంకటేశ్‌యాదవ్ అన్నారు. జ్యోతినగర్ కాలనీలో ఆయన ఆదివారం పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొత్త వాటర్ పైపులైన్ పనులను పరిశీలించారు. డివిజన్‌లో పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



రామంతాపూర్: జ్యోతిరావుపూలే సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భరత్‌నగర్‌లో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా సంఘం అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ డివిజన్‌లో ఐదు చలివేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు నరసింహ, లక్ష్మణ్, జగదీష్, సురేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈటల దిష్టిబొమ్మ దహనం



అల్వాల్: రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం వెంకటాపురం డివిజన్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ మహిళా అధ్యక్షులు వీనస్ మేరీ, సూర్యప్రకాష్‌రెడ్డి, శివకుమార్, నిరంజన్, సతీష్, శివశంకర్, రాజన్, శ్రీనివాస్, పద్మ, ఆషారాణి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఏసీ మెకానిక్ మృతి

ఉప్పల్: ఉప్పల్ బగాయత్‌లో స్నేహితుడితో కలిసి మద్యం తాగిన యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ ఏలూరు మండవల్లి మండలం, సైలుపాడు గ్రామానికి చెందిన లింగం రేవంత్(21) ఏసీ మెకానిక్. 20 రోజుల క్రితం నగరానికి వచ్చి ఉప్పల్ వెంకటేశ్వర్‌కాలనీలోని స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. శనివారం సాయంత్రం స్నేహితుడు సాయితో కలిసి ఉప్పల్ బగాయత్‌లో మద్యం తాగాడు. అదే సమయంలో బాత్‌రూమ్‌కు వెళ్లి కింద పడిపోయాడు. సాయి స్నేహితుడు చూసే సరికి పడిపోయి ఉన్నాడని గుర్తించి తోటి స్నేహితులను పిలిపించే సరికి అప్పటికే మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కాగా మృతుడు పెద్ద నాన్న శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమసమాజ స్థాపకుడు బసవేశ్వరుడు

మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్


బసవేశ్వరుడికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు

రామంతాపూర్: వీరశైవ లింగాయత్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మహాత్మా బసవేశ్వరుడి 89వ జయంతి ఉత్సవానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకటరావు బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ 12వ శతాబ్దంలోనే కర్ణాటకలో అవతరించిన బసవేశ్వరుడు కుల, లింగ వివక్ష లేని సమసమాజ స్థాపనకు కృషిచేసి బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను అడ్డుకున్న గొప్ప దార్శనికుడు అన్నారు. కార్యక్రమంలో లింగాయత్ కమిటీ అధ్యక్షుడు కోట గుండప్ప, ప్రధాన కార్యదర్శి సంపూరి కుమార స్వామి, చంద్రమౌళి, ద్వారా శంకర్, రామలింగం, సంగప్ప, భీంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరుడి సేవలు ప్రపంచానికే ఆదర్శం

అల్వాల్: విశ్వగురు శ్రీమహాత్మ బసవేశ్వర జయంతిని ఆదివారం అల్వాల్‌లో ఘనంగా నిర్వహించారు. వీరశైవ లింగాయత్-లింగ బలిజ సమాజం ఆధ్వర్యంలో అల్వాల్ శ్రీనివాసనగర్‌లో నిర్వహించిన వేడుకల్లో వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితకిషోర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బసవేశ్వరుడి సేవలు ప్రపంచానికే ఆదర్శంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్-లిగ బలిజ సమాజం ప్రతినిధులు బి.భుజంగం, మృత్యుంజయ, వీరేశం, నాగేశ్వర్, కరుణాకర్, రాజశేఖర్, శ్రీకాంత్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..

నేరేడ్‌మెట్‌లో మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా గౌతంనగర్‌కు చెందిన మధుమోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నేత సుద్దాల మధుమోహన్ తదితరులు పాల్గొన్నారు.


వెంకటాపురం కార్పొరేటర్ సబితకిషోర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న వీరశైవ లింగాయత్-లిగ బలిజ సమాజం ప్రతినిధులు


నేరేడ్‌మెట్‌లో అన్నదానం

దివ్యాంగులను ఆదుకుంటున్న ప్రభుత్వం

బోడుప్పల్ మేయర్ బుచ్చిరెడ్డి


దివ్యాంగులను సన్మానిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకుంటోందని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బోడుప్పల్ ఎస్‌బీఆర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం కల్యాణమస్తు, ద సేవియర్ చారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల వివాహ పరిచయ వేదికకు రాష్ట్రంలోని అన్ని జిల్లా నుంచి 400 మందికి పైగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరైన భాగస్వామిని ఎన్నుకుని వైవాహిక జీవితంలో స్థిరపడాలనుకునే వారు ఈ వేడుకలో పాల్గొనడం అభినందనీయం అన్నారు. దివ్యాంగులంటే దైవపుత్రులని, మిగతా వారి మాదిరిగా దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుంటున్నారని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. దివ్యాంగుల కోసం తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ పరిచయ వేదిక కోసం కమ్యూనిటీ హాల్, భోజన సౌకర్యాలు కల్పించారు. దివ్యాంగులకు సేవ చేస్తున్న అమ్మ ప్రేమ అనాథ ఆశ్రమానికి తన ఇంటిని అద్దె లేకుండా ఉచితంగా ఇస్తానని మేయర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌బీఆర్ కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఆర్గనైజర్ శ్రీదేవి, కల్యాణమస్తు గ్రూప్ ఫౌండర్ బండి బాల్‌రాజ్, సేవియర్ చారిటీ ఫౌండర్ శ్రీవల్లి, అమ్మ ప్రేమ ఫౌండేషన్ ఫౌండర్ వి.అలివేలు, దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను మరింత అభివృద్ధి చేద్దాం


మాట్లాడుతున్న అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి

బోడుప్పల్: బీఆర్ఎస్ అభివృద్ధికి కార్యకర్తలు, నాయకులు కృషి చేద్దామని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి అన్నారు. బొమ్మక్ బాలయ్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన డివిజన్ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 25వ తేదీన వైభవంగా వేడుకలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. పెద్దఎత్తున జెండా పండగను నిర్వహించి అనంతరం జిల్లాలో జరిగే ప్లీనరీ సమావేశానికి పెద్ద ఎత్తున తరలివెళ్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్, కొత్త చందర్‌గౌడ్, చీరాల నర్సింహ, సింగిరెడ్డి పద్మారెడ్డి, నేతలు పులకండ్ల జంగారెడ్డి, కొత్త రవిగౌడ్, గుర్రాల వెంకటేశ్ యాదవ్, మీసాల కృష్ణ, బందారం శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


ఉప్పల్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీఆర్‌వైఎఫ్ నేతలు గడ్డం సాయి

ఉప్పల్: తెలంగాణ ఉద్యమ నేత ఈటల రాజేందర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం తెలంగాణ రైజింగ్ యూత్ ఫోర్స్(టీఆర్‌వైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం సాయి ఆధ్వర్యంలో రామంతాపూర్ నుంచి ర్యాలీగా వచ్చి ఉప్పల్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గడ్డం సాయి మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి రాజకీయాలను భ్రష్టు పట్టించిన రేవంత్ రెడ్డికి ఈటలను దూషించే అర్హత లేదన్నారు. తెలంగాణ ఏర్పాటులో కీలకంగా ఉద్యమించిన నేత ఈటల అన్నారు. అధికార పార్టీకి అమ్ముడుపోయి వారు ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారమే.. బడుగు, బలహీన వర్గాల నుంచి ఎదుగుతున్న నాయకుడిపై విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. విలువలు లేని రాజకీయాలను మార్చుకోకపోతే తెలంగాణ ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రాగి వెంకట్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, అవుల సుధాకర్, గుడుగుంట్ల వెంకటేష్, నవీన్‌రెడ్డి, తెలంగాణ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం


చిలుకానగర్ చౌరస్తాలో మాట్లాడుతున్న పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్: ప్రజాసమస్యలు పట్టని పాలకుల తీరుపై కాంగ్రెస్ కన్నెర చేసింది. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారంటూ ఉప్పల్ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం చిలుకానగర్ చౌరస్తాలో 'సామాన్యుడి తిరుగు బాటు' దీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యలు పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిధులు పత్తాలేరంటూ ఆరోపించారు. ఎక్కడ చూసినా దుర్గంధం, తవ్వి వదిలేసిన రోడ్లు, రోడ్లపై పారుతున్న మురుగు ఇలా అనేక సమస్యలతో చిలుకానగర్ కొట్టుమిట్టాడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల శివారెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కంది ఆగిరెడ్డి, బోరం పేట కృష్ణ, డివిజన్ అధ్యక్షులు కాలేరు జైన వీస్, బాలరాజు, ప్రకాశ్‌రెడ్డి, చెన్‌రెడ్డి రఘుపతి రెడ్డి, ఆకిటి ఆగంరెడ్డి, సుర్వీ మురళీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భావజాలాన్ని అందరూ ప్రచారం చేయాలి

అల్వాల్: అంబేడ్కర్ భావజాలాన్ని ప్రతి ఒక్కరికీ తెలియజేసి, రాజ్యాంగ ఫలాలను ఇంటింటికీ అందేవిధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.బాలమల్లేష్ యాదవ్ అన్నారు. ఆదివారం అల్వాల్ లోతుకుంటలోని అంబేడ్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం జ్ఞానమాల వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజ్యాంగ ఫలాలను పేదలందరికీ అందేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. జాతీయ గ్రామీణ బ్యాంకుల ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేడీ రమేష్, లోతుకుంట జ్ఞానమాల నిర్వాహణ కమిటీ సభ్యుడు ఆశీష్‌రాజ్, ఏఐటీయూసీ అల్వాల్ సర్కిల్ నాయకులు రవిచంద్రన్, సీపీఐ మల్కాజిగిరి మండల అధ్యక్షుడు సహదేవ్ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



గౌతంనగర్: ప్రతిఒక్కరూ దంతాలపై శ్రద్ధ వహించాలని వైద్య నిపుణులు లక్ష్మీ, భవ్య అన్నారు. ఆదివారం సంతోష్‌నగర్‌లోని గ్రీన్ గోల్డ్ అపార్ట్‌మెంట్ ఆవరణలో అస్ర డయాగ్నోస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత దంత పరీక్షలు, సాధారణ పరీక్షల నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన

మేడిపల్లి: పీర్జాదిగూడ 13వ డివిజన్ పరిధిలోని పీఅండ్‌టీ కాలనీ రూ.10 లక్షలతో గ్రంథాలయ భవనం నిర్మించేందుకు ఆదివారం మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు తూముకుంట్ల శ్రీధర్‌రెడ్డి, నగేష్, విజయకుమార్, చంద్రమౌళి, వీరన్న, రఘురాం, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ నూతన కార్యాలయం ప్రారంభం


ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గుప్తా

మేడిపల్లి: ఇంటర్నేషనల్ వైశ్ ఫెడరేషన్ కార్యాలయాన్ని ఆదివారం పీర్జాదిగూడలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంబూ పాండు, ప్రధాన కార్యదర్శి కొత్త రమేష్, కోశాధికారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న చింతల వెంకటరెడ్డి

అల్వాల్: ఓల్డ్ అల్వాల్‌లోని నాగిరెడ్డినగర్‌లో శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారి మొదటి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి శ్రీలక్ష్మీ గణపతి పూజ, కుజగ్రహ సహిత శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దీక్ష హోమం, బలి హరణ, మహా పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు రాజనరసింహరెడ్డి, సుధాకర్‌రెడ్డి, అంజిరెడ్డి, సూరి, సత్తిబాబు, చింతల మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, మాణిక్యరెడ్డి, లక్ష్మారెడ్డి, బాలకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అరజెన్ కంపెనీలో అగ్ని ప్రమాదం



మల్లాపూర్: నాచారం పారిశ్రామికవాడలోని అరజెన్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఆదివారం మధ్యాహ్నం రియాక్టర్ నుంచి మరో రియాక్టర్‌కు సాల్వెంట్ వెళ్లే క్రమంలో లీకు కావడంతో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో కాసేపు మంటలతో పాటు దట్టమైన పొగ వ్యాపించింది. కంపెనీలో పనిచేసే కార్మికులు, చుట్టుపక్కల వారు ఆందోళన గురయ్యారు. ఘటన స్థలానికి చేరుకున్న రెండు ఫైర్ ఇంజిన్లు దాదాపు గంట పాటు శ్రమించి మంటలను ఆర్పేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాను లోపలికి అనుమతించలేదు.

ఆహార సరఫరా రంగంలో శిక్షణ

సాక్షి, సిటీబ్యూరో: కళాశాల విద్యార్థుల కోసం శిక్షణ కార్యక్రమాన్ని ప్రముఖ ఆహార సరఫరా సంస్థ డెలివరూ.. ప్రారంభించింది. ఈ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ శశి సోమవరపు మాట్లాడుతూ ఈ 6 నెలల ఇంటర్న్‌షిప్ కోర్సులో భాగంగా లండన్ తర్వాత అతిపెద్దదైన నగరంలోని తమ ఇండియా డెవలప్మెంట్ సెంటర్ (ఐడిసి)లో విధులు నిర్వర్తించే అవకాశం లభిస్తుందన్నారు. రెస్టారెంట్, డెలివరీ, ఫైనాన్స్.. తదితర విభాగాలకు చెందిన నిపుణులతో కలిసి పనిచేయవచ్చన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని దశలవారీగా దేశవ్యాప్తంగా విస్తరిస్తామని వివరించారు. ఈ సందర్భంగా ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన వాసవి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు తమ అనుభవాలను వెల్లడించారు.

అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల



ఘట్‌కేసర్: పట్టణంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమం, మహాత్మ బసవేశ్వర జయంతిని ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి, బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేశారు. ముఖ్యఅతిథులుగా సాయిగూడెం ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి భాస్కర్, శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి ఉపేందర్ హాజరయ్యారు. కార్యక్రమంలో అరుణ్‌కుమార్, మేకల దాసు, నారాయణ, గణేశ్, బాలయ్య, మల్లేశ్, ఆనంద్, పవన్, అఖిల్, శ్రీకాంత్, నిఖిల్, సాయికిరణ్, భరత్‌కుమార్, ప్రశాంత్, శివ, ఉపేందర్, కష్ణంరాజు, లింగం పాల్గొన్నారు.

మెరుగైన సేవలకు ఉత్తమ అవార్డులు

- వ్యర్థాల శుద్ధిలో కార్మికులు, వలంటీర్ల పనితీరు భేష్
- ట్రెడెడ్, బ్రిక్కెడ్ మిషన్ పనితీరు చాలా బాగుంది
- పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి


ట్రెడెడ్ మిషన్ పనితీరును పరిశీలిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి తదితరులు

మేడిపల్లి: సమీకృత వ్యర్థాల శుద్ధీకరణ విషయంలో కార్మికులు, వలంటీర్ల పనితీరు ప్రశంసనీయమని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. పీర్జాదిగూడలోని చెత్తడంపింగ్ యార్డులో రూ.54 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రెడెడ్, బ్రిక్కెడ్ మిషన్ పని తీరును మేయర్, కమిషనర్ పి.రామకృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో తడి, పొడిచెత్తను 100 శాతం వేర్వేరుగా సేకరిస్తున్నట్లు వెల్లడించారు. వేరు చేసిన తడి చెత్తను సేంద్రీయ ఎరువులుగా తయారు చేస్తున్నామన్నారు. పీర్జాదిగూడ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు పొందుతున్నట్లు చెప్పారు. ఇదే పనితీరుతో మరింత ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. చెత్తను ఆదాయ వనరుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మారి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళి, కార్పొరేటర్లు కుర్ర శాలిని శ్రీకాంత్‌గౌడ్, సుభాష్‌నాయక్, మద్ది యుగంధర్ రెడ్డి, కాడే పోచయ్య, అమర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బొడ్రాయి వార్షికోత్సవం


బొడ్రాయి వద్ద ఒగ్గు కళాకారుల ప్రత్యేక పూజలు

మల్లాపూర్: నాచారం గ్రామ బొడ్రాయి పంచమ వార్షికోత్సవం ఆదివారం బోనాలు, గావు పట్టుట కార్యక్రమంతో ముగిసింది. ఉదయం నుంచి ఒగ్గు కళాకారులచే బొడ్రాయి ఒగ్గు కథ, ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాండు రంగంగౌడ్, భూపాల్‌రెడ్డి, దంతూరి శ్రీనివాస్‌గౌడ్, పోగుల రమణారెడ్డి, ఎర్రం శ్రీను, యాదగిరి, క్రిష్టయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నృత్యం.. మనోహరం..



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తాండవ ఆర్ట్స్ గురువు మధుసూదన, వేదాంత సత్యనృసింహ శాస్త్రీ శిష్య బృందంచే నిర్వహించిన గురువందనా, నృత్య ప్రదర్శన, పాదపూజ నిర్వహించారు. మూషిక వాహన, అదిగో అల్లదిగో తదితర అంశాల్లో కళాకారుల నృత్యాలు అలరించారు.